విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    సోమవారం 26 ఆగస్టు 2024    పేజీలు : 4 వెల : 2.00

### 18 ప్రాంతాల్లో దాదాపు 44 ఎకరాల భూమిని

## ఇప్పటికే హైడ్రా స్వాధీనం...



**మన వార్త** :హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు భూములను ఆక్రమించిన వారికి ముచ్చెమటలు పోయిస్తోంది హైడ్రా. నగరంలోని 18 ప్రాంతాల్లో దాదాపు 44 ఎకరాల భూమిని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి నివేదిక అందించారు.ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్, ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన భవనం, కావేరీ సీడ్స్ యజమాని భాస్కరరావు, మంథని బీజేపీ నేత సునీల్ రెడ్డి, బహదూర్ పురా ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహమ్మద్ మీర్జా, దానం నాగేందర్ ప్రధాన అనుచరుని భవనం నందగిరిహిల్స్ లో, చింతల్ బీఆర్ఎస్ లీడర్ రత్నాకరం సాయిరాజు, కాంగ్రెస్ నేత పల్లం రాజు బంధువుల భవనాలను ఇప్పటి వరకు హైడ్రా కూల్చివేసింది. మరిన్ని కూల్చివేతలు జరుగుతాయని, ఆక్రమార్కులు ఎవ్వరైనా వదిలి పెట్టేది లేదు అని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

## అమెరికాతో భారత్ తాజాగా మరో రక్షణ ఒప్పందం...



**మన వార్త** :అమెరికాతో భారత్ తాజాగా మరో రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ లాయిడ్తో కలసి పెంటగాన్లో ఒప్పందంపై సంతకాలు చేశారు.కీలకమైన జాతీయ భద్రతకు విషయంలో ఈ సెక్యూరిటీ ఆఫ్ సప్లై అరేంజ్మెంట్ (సొసా) ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయి వంటిదని అమెరికన్ రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా స్పాన్సర్డ్ సొసాలో భారత్ 18వ భాగస్వామిగా ఉంది. ఇప్పటికే బ్రిటన్, ఇజ్రాయిల్, వివిధ యూరోపియన్ యూనియన్ దేశాలు, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా తదితర దేశాలు ఈ సొసా లో చేరాయి. రక్షణ పరిశ్రమలో అమెరికా, భారత్ మధ్య సహకార విస్తరణకు 2023లో రూపొందించిన రోడ్ మ్యాప్లో భాగంగానే సొసా ఒప్పందంలో భారత్ చేరినట్లు అమెరికన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.దీనిని ధ్రువీకరిస్తూ భారత రక్షణ మంత్రిత్వశాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదలజేసింది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నాలుగు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ కంపెనీలతో చర్చలు జరిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని శీఘ్రతరం చేసేందుకు భారత భాగస్వాము లతో కలిసి పనిచేసేందుకు రావాల్సిందిగా వారిని ఆహ్వానించామని రాజ్నాథ్ సింగ్ ఎక్స్లో పోస్టు పెట్టారు. అమెరికా రక్షణ పరిశ్రమ అధిపతులతో యుఎస్ఐఎస్పిఎఫ్ (యుఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్షిప్ ఫోరమ్) బోర్డు సభ్యులతో జరిపిన విందు సమావేశంలో విజన్ 2047లో అమెరికన్ కంపెనీల నుండి వచ్చే పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్తో భేటీ తరువాత అమెరికా జాతీయ భద్రతా సలహాదారు సులివాన్తో చర్చించారు. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని విస్తృతం చేయడంపై చర్చించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### క్రీడల నిర్వహణకు కేరాఫ్ అడ్రస్‌గా

## తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం...



**మన వార్త:** క్రీడలు, క్రీడల నిర్వహణకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ అవకాశం ఇండియాకు దక్కితే గనుక హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా ఉంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కూడా అభ్యర్థించినట్లు వెల్లడించారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మారథాన్‌బి%ఎఎ% ముగుంపు వేడుకలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో మంత్రివర్యులు శ్రీధరబాబుతో కలిసి హైదరాబాద్ మారథామ్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హైదరాబాద్ మారథాన్ నిర్వాహకులను, స్పాన్సర్లను ఈ సందర్భంగా సీఎం అభినందించారు.రాబోయే ఖేలో ఇండియా యువ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రిగారిని కలిసి కోరిన విషయాన్ని వివరించారు. దేశంలో ఏ క్రీడలు జరిగినా తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.అంతర్జాతీయ ఖ్యాతి గడించాల్సిన సందర్భాల్లో గత ప్రభుత్వాల ఫోకస్ తప్పడం వల్లే ఈ దేశానికే క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ నగరం ఆ ప్రాధాన్యత నుంచి పక్కకు జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.2028 ఒలంపిక్స్‌లో అత్యధిక మెడల్స్ తెలంగాణ నుంచి సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే ఏడాది నుంచే ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి దక్షిణ కొరియా స్పోర్ట్స్ వర్సిటీ సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోని స్టేడియాలను ఒలింపిక్స్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## తెలంగాణలోరానున్న ఐదు రోజులు వర్షాలు...




తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్న సిద్దిపేట జిల్లాలో భారీ వర్షాలు కురవగా.. పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాపాతం రికార్డయ్యింది.మరో వైపు రాగల ఐదురోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. పలుచోట్ల గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని.. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది.సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలుపడే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో 7.5 సెంటీమీటర్లు, సిద్దిపేట అర్బన్‌లో 6.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

### మహిళలపై నేరాలకు పాల్పడే వారికి

## కఠినంగా శిక్ష పడేలా చేస్తాం



**మన వార్త:** దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారికి కఠినంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు.ఇందుకోసం కఠిన చట్టాలను మరింత పటిష్ఠ పరుస్తున్నామని చెప్పారు.'మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెబుతున్నా. నేరస్థులు ఎవ్వరైనా సరే.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు' ప్రధాని మోదీ పేర్కొన్నారు.



## మంచిర్యాల్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు మంత్రి పదవి ఇవ్వాలి



**మంచిర్యాల్ ఆగస్ట్ 25 ( మన వార్త ప్రతినిది)**
మంచిర్యాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని వీడకుండా అందరిలాగా వేరే పార్టీలోకి మారకుండా ప్రేమ్ సాగర్ రావు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ అందరికీ నేను ఉన్నాను అని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులకు అభిమానులకు ధైర్యం నింపిన ఏకైక నాయకుడు కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అని దుర్గం దినేష్ కొనియాడారు. అందుకే అధిష్టానం గురించి పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారో తెలుసుకుని ప్రేమ్ సాగర్ రావు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని ఎన్ ఎస్ యు ఐ శ్రీరాంపూర్ సెవెంత్ వార్డ్ ఇన్చార్జి కొరారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో సంతోషంగా జీవిద్దాం



**మహబూబ్ నగర్. ఆగస్టు 25. (మన వార్తా ప్రతినిధి**
పోచమ్మ తల్లి ఆశీస్సులతో సంతోషంగా జీవిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ పురపాలక పరిధిలోని మూడవ వార్డు ఏనుగొండ లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పోచమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాలు మనందరిపై ఉండాలని, సుఖసంతోషాలతో ప్రజలంతా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, రామస్వామి , కొత్త కిరణ్ , యాదయ్య, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి కొత్తగూడెంలో శ్రావణమాస బోనాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ 28వ వార్డు లో ఆదివారం ఉదయం నుండి మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ఇల్లు శుభ్రపరచుకొని మామిడాకు వేపాకు తోరణాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో బోనాన్ని వండి బోనాన్ని అందంగా అలంకరించుకొని బస్తీలోని మహిళలందరూ కలిసి కట్టుగా బోనాలు ఎత్తుకొని నెహ్రూ బస్తి నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మైసమ్మ గుడి వరకు మేళతాళాలతోటి ఊరేగింపుగా బయలుదేరి పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు యువకుల ఆటపాటలతో నెహ్రూ బస్తీ ప్రాంతమంతా సందడిగా మారిపోయింది అమ్మవారికి భక్తి శ్రద్దలతో బోనాలు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు మహిళలు పిల్లలు పాల్గొన్నారు

## సుజాతనగర్ లో శ్రావణమాసం బోనాల జాతర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 (మనవార్త ప్రతినిధి )**
సుజాతనగర్ సిరిపురం గ్రా రామంలో బొడ్డు రాయి దేవతల వద్ద నుండి బోనాలతో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మణులు సిరిపురం ఊరి పొలిమేరలో ఉన్న ముత్యాలమ్మ తల్లికి బోనాలతో ముక్కులు చెల్లించుటకు బారులు తీరిన మహిళలు ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ తల్లికి మేళతారాలతో బోనాలతో మహిళలు వారి వారి కుటుంబాలకు ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ఉ ండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు

## విద్యోదయ విద్య సంస్థలలో కృష్ణాష్టమి వేడుకలు..




**జమ్మికుంట, ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని విద్యోదయా పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు గోపిక వేషాధారణంతో పిల్లలు సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆట పాటలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యెబూసి రామస్వామి మాట్లాడుతూమన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో కృష్ణాష్టమి,బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని చెప్పారు. విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విశిష్టత తెలియాల్సిన అవసరం ఉందని కృష్ణాష్టమి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామస్వామి డైరెక్టర్ జ్యోతి, ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ మహాలక్ష్మి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలోసిపిఐ లోహోరాహోరి చేరికలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారి సమక్షంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గారి సారధ్యంలో పెనగడప, రాంపురం, శ్రీనగర్ కాలనీ, అంబేద్కర్ నగర్, చంద్రుగొండ ఏరియా నుండి మన్నె వెంకన్న, ఎస్.కె తాజు, పటాన్ కాశీం ఖాన్, ఎస్ కే రహీం జానీ, పులిచెర్ల వెంకటేశ్వర్లు, భార్గడి నాగరాజు, కాకిలి వెంకటేష్, పోతురాజు రవి, పోతురాజు నవీన్, గోగుల బన్నీ మహేష్ విరితోపాటు, సుమారు 200 కుటుంబాలు ఈరోజు సిపిఐ పార్టీలో చేరడం జరిగింది వారందరిని ఈ సందర్భంగా సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వీరస్వామి, తోటరాజు, పెనగడప సుధాకర్, కేశవులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ సమాజ్ ఆద్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతి..



**మహబూబ్ నగర్. ఆగస్టు 25 (మన వార్త ప్రతినిధి )**
బిందేశ్వరి ప్రసాద్ మండల్ బిపి.మండల్ 106 వ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో అన్ని బిసి సంఘాల కుల పెద్దలు పాల్గొని ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఆదివారం దేశవ్యాప్తంగా రిజర్వేషన్ ఫలాలు బీసీ లకు అందుతున్నాయి అంటే దానికి ప్రధాన కారకుడుగా బీపీ మండలేనని మరియు బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని అమలు చేసి, కులగణన చేసినప్పుడే బీసీలకు సరైన ప్రాతినిధ్యం, అధికారం దక్కుతుందని అప్పుడే బిపి మండల్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్,బుగ్గన్న కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు,గంజి ఆంజనేయులు ముదిరాజ్ సంఘం నాయకుడు, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, అశన్న ముదిరాజ్ బీసీ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు, పురుషోత్తం రజక సంఘం జిల్లా అధ్యక్షుడు, నడిమింటి శ్రీనివాసులు రజక సంఘ జాతీయ దోబి కన్వీనర్, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడు బాలచందర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ మహబూబ్నగర్ కో కన్వీనర్ రుద్రారం సత్యం, బీసీ సమాజ్ సభ్యులు నరసింహ, రఘు, కృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్, తిరుపతయ్య, కుర్వ మల్లేష్, గాయకుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు...

## వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి




**మహబూబ్ నగర్. ఆగస్టు 25. (మన వార్త ప్రతినిధి ).**
వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గణేశ్ భవన్ లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవ సమితి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం ఉండరాదని, ప్రజలకు ఇబ్బందులు కల్పించకుండా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం డిసెంబర్ 3 నాడే మీకు వచ్చిందని, గ్రూపులు, వర్గాలు చేయరాదని ఆయన సూచించారు. ఐక్యమత్యం తో సామరస్యంగా ఇబ్బందులు లేకుండా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిష్టతో నియమాలతో గణేష్ మండపాలలో పవిత్రం గా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా మంచి సంకల్పం తో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ నంబరు కోసం వచ్చిన వారికి ఏదైనా ఒక కట్టుబాట్లు చేయాలి అని విశ్వహిందూ పరిషత్ సభ్యులను కోరారు. అందరం ఇక్కడే పుట్టాం ఈ మట్టిలోనే కలిసిపోయే వాళ్ళం కాబట్టి కుల మతాలకు అతీతంగా కలిసి కట్టుగా పండుగలు, పర్వదినాలు జరుపుకోవాలని ఆయన యువతను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మద్ది యాదిరెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, గోపాల్ యాదవ్ , అబ్దుల్ హక్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి సీతక్క



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మన వార్తా ప్రతినిధి )**
కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి సీతక్క కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో కురిసిన భారీ వర్షాలకు ఏర్పడిన వరదల వల్ల నాలుగు వందలకు పైగా ప్రజలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా ఎంతోమంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ మంత్రి సీతక్క వయనాడు బాధితుల కోసం విరాళాలు సేకరించారు వరద ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి సీతక్క బాధిత కుటుంబాల సహాయ యార్థం తాను సేకరించిన 20 లక్షల చెక్కును స్థానిక ఎమ్మెల్యే సిద్దికి కీ అందించారు అలాగే బాధితులకు దుస్తులు నిత్యవసర వస్తువులను అందజేశారు అనంతరం స్థానికులతో కలిసి వరదల్లో కొట్టుకుపోయిన వారిని పూడ్చిన స్మశాన వాటిక వద్దకు చేరుకొనిమృతుల కుటుంబాలతో కలిసి మంత్రి సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు

## బహుజన వాది బెల్లయ్య నాయక్ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మన వార్తా ప్రతినిధి)**
పాల్వంచ ట్రై కార్ చైర్మన్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాగ సీతారాములు ట్రైకార్ చైర్మన్ గా ఎంపికై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తేజావత్ బెల్లయ్య నాయక్ ను రమేష్ రాథోడ్ అధ్యక్షతన గిరిజన ఉద్యోగుల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాల్వంచలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ గిరిజన బిడ్డగా రాష్ట్ర ప్రజలకు పరిచయమున్న బెల్లయ్య నాయక్ ను ఢిల్లీలో బహుజన బిడ్డగా ఎంతో గౌరవిస్తారని, కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లకు అత్యంత సన్నిహితులైన బెల్లయ్య నాయక్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల కోసం చేసిన పోరాటాలను తాను కళ్లారా చూసానన్నారు. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలనీ, ప్రభుత్వ పథకాలు నిజమైన గిరిజన పేదలకు అందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు డాక్టర్ శంకర్ నాయక్, డీసీసీ మైనారిటీ ఉపాధ్యక్షులు కరీం పాషా, పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ , బీసీ నాయకులు వెంకట్ యాదవ్, ఎల్ హెచ్ పి ఎస్ రమేష్ నాయక్ మరియు పలువురు గిరిజన సంఘాల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రం లో విధ్వంసం జరిగింది




**మహబూబ్ నగర్. ఆగస్టు 25 (మన వార్త ప్రతినిధి ).**
దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు. పదోన్నతి పొందిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో అందరిలోను స్ఫూర్తిని నింపి, ముందుండి ఉద్యమాన్ని నడిపించిన వారిలో మీరు ముందు వరుసలో ఉన్నారని, ముఖ్యంగా విద్యార్థులు ఎన్నో ఆశలు ఆకాంక్షలు పెట్టుకుని ఉద్యమం లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాకారం చేసుకున్నారని, కానీ విద్య, వైద్యం, ఉపాధి అటకెక్కింది అని, ఆంధ్ర కాంట్రాక్టులకే నిధులు మళ్ళించారని ఆయన ఆరోపించారు. కానీ మార్పు కోరి ప్రజా ప్రభుత్వ అవసరం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తెచ్చుకోవడానికి ఎంతో కష్టపడ్డారని, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా అభివృద్ధి లో ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా, లక్షల కోట్ల అప్పులకు వేల కోట్ల రూపాయల వడ్డి కట్టుతున్నా , ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అలాగే ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉ పాధ్యాయుల నిరీక్షణకు స్వస్తి చెప్పి, మీ బాధను అర్థం చేసుకొని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పదోన్నతి కల్పించిన ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వమని ఆయన చెప్పారు .మీకు పదోన్నతులు కల్పించడం జరిగిందని అలాగే మీ బాధ్యత కూడా పెరిగింది అని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ఒలింపిక్స్ కు పంపించేందుకు కృషి చేయాలని, రానున్న రోజుల్లో సియం కప్ తో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసి సత్తా చాటాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం లో ఒక స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకే, బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు మీరు క్రీడలో నైపుణ్యాలు పెంచటమే కాదు వారికి సమాజం పైన తల్లిదండ్రుల పైన గురువుల పైన గౌరవాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## అక్రమ నిర్మాణాలను వదిలే ప్రసక్తే లేదు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి )**
హైదరాబాద్ జిల్లాలోని అక్రమ నిర్మాణాలను వదిలేస్తే తాను ప్రజాప్రతినిధిగా విఫలమైనట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ఆయన మాట్లాడుతూ హైదరాబాదు లేక్ సిటీ హైదరాబాదును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు ఎంత ఒత్తిడి వచ్చిన మన దగ్గర మిత్రులకు ఫామ్ హౌస్ లో ఉన్న చెరువుల్లో అక్రమ నిర్మాణాలను వదిలేది లేదు అక్రమ కట్టడాల కూల్చివేతకు భగవద్గీత నాకు స్ఫూర్తి అన్నారు రాజకీయం కోసమో నాయకులపై కక్షతోనో ఇవి చేయడం లేదు అక్రమ కట్టడాల కూల్చివేతలకు అందరూ సహకరించాలని కోరారు

## ఇల్లు అమ్మిన డబ్బుల కోసం కన్నతల్లిని కడతేర్చిన కాలయముడు



**గండీడ్. ఆగస్టు 25. (మన వార్త ప్రతినిధి ).**డబ్బుల కోసం కన్న తల్లిని ఇనుప రాడ్డుతో తలపై బాది అనంతరం గొంతు కోసి హత్య చేసిన ఘటన గండిడ్ మండల పరిధిలోని సల్కర్ పేట్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన ఈడికి వెంకటమ్మ (55) ఇటీవల ఇల్లు అమ్మారు ఆ డబ్బులు ఇవ్వాలని కొడుకు కృష్ణయ్య ప్రతిరోజు గొడవపడేవాడని నేడు తెల్లవారుజామున అతి కిరాతకంగా చంపి వెంకట్ రెడ్డి అనే వ్యక్తి ప్లాట్ లో మృతదేవాన్ని పడేశాడు ఆమె భర్త రాములు గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు ఇలాగే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నర్మల గ్రామ కమిటీ ఎన్నిక



**గంభీరావుపేటఆగస్టు 25(మన వార్త ప్రతినిధి)** దోసల చంద్రం ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది. మండల నాయకులు లక్కం బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులు బండి రాజు ఉపాధ్యక్షులుగా గొర్రె అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎడబోయిన రాజు సంయుక్త కార్యదర్శి రాగుల మహేందర్ కోశాధికారి గొర్రె సుదర్శన్ సలహాదారు ఏడబోయిన రత్నాకర్ గొర్రె కిషోర్ సభ్యులు దాసరి సాగర్ దాసరి సతీష్ గొర్రె రాజశేఖర్ ఏడబోయిన ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తెలంగాణలో జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు...



తెలంగాణలో ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో బాధపడుతున్నారని తెలిపారు.తెలంగాణలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు హరీష్ రావు. అయితే ప్రభుత్వం ఇప్పటి వరకు దీనిపై ఒక్క సమీక్ష కూడా చేయలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు కూడా అందుబాటులో లేవని మండిపడ్డారు.రాష్ట్రంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్ లాంటి జిల్లాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, ఆసుపత్రులు రోగులతో నిండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు హరీష్‌రావు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో కూడా బెడ్స్ దొరకని పరిస్థితి ఉందని, ఆ స్థాయిలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ముందుగా ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవాలని కోరుతున్నారు. విష జ్వరాలు, డెంగ్యూపై సమీక్షలు చేయకుండా ప్రభుత్వం, విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు హరీష్‌రావు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**జమ్మికుంట, ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం ఎస్సై వివేక్ పోలీస్ సిబ్బందితో జమ్మికుంటలో పెట్రోలింగ్ చేస్తుండగా కొత్తపల్లి వద్ద ఇసుక ట్రాక్టర్ ను విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేదునందున ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ రాసపల్లి మల్లేష్ శంబూనిపల్లి ట్రాక్టర్ యజమాని తనుగులకు చెందిన జూకంటి కమల్‌కుమార్ ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పొంచి ఉన్న ప్రమాదం..

-ప్రమాదం అంచున ప్రయాణం...
-రక్షణ గోడలు శిధిలం...
-బయం బయంగా ప్రయాణం...
- రైతులకు,గీత కార్మికులకు ఇబ్బందులు...
-పట్టింపు లేని అధికారులు...
-సత్వరమే చర్యలు చేపట్టాలి...



**జమ్మికుంట, ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి):**
ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రమాదం అంచునుండి రైతులు, గీత కార్మికులకు ప్రయాణం చేస్తున్న సంఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది .జమ్మికుంట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల సమీపంలో వున్న మడిపెల్లి తాటి వనం లోనికి వెళ్లే దారిలో కెనాల్ పై (కల్వర్టు) నిర్మించిన వంతెన కు రక్షణ గోడలు ఒక వైపు పూర్తిగా ధ్వంసమైంది.అటువైపు వున్న వ్యవసాయ భూములకు పొలం పనులకు వెళ్లాల్లె రైతులు,సమీపంలోని తాటి వనానికి వెళ్ళే గీత కార్మికులకు భయాందోళనకు గురవుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రమాదం అంచునుండి ప్రయాణం చేస్తున్నారు.ఏమాటు ఆదమరచిన అంతే సంగతులు,అదుపు తప్పితే కెనాల్ లో పడాల్సిందే గత కొన్ని నెలలుగా ఈ దుస్థితి నెలకొంది. ప్రమాదకరంగా తయారైనా అధికారులకు కనబడకపోవడం శోచనీయం.ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అని ప్రజలు,రైతులు,గీత కార్మికులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రమాదం సంభవిస్తే దానికి బాధితులు ఎవరు,రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు దిక్కెవరు అని ప్రశ్నిస్తున్నారు.ప్రమాదాలు జరగకముందే అధికారులు ,నాయకులు స్పందించి కెనాల్ ( కల్వర్టు)కు రక్షణ కోడలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు,గీత కార్మికులు వేడుకుంటున్నారు.



## బదిలీపై వెళ్లిన పంచాయితీ కార్యదర్శి కి ఘనంగా సన్మానం ..



**జమ్మికుంట, ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన క్రాంతి కుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామ పంచాయతీకి బదిలీ కాగా ఆదివారం పాపయ్యపల్లి గ్రామంలో ఆత్మీయ బదిలీ వీడ్కోలు సమావేశం తాజా మాజీ పాలకవర్గం, సిబ్బంది,గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించ్చారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన పంచాయితీ కార్యదర్శి క్రాంతి కుమార్ పంచాయితీ పాలక మండలి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా మన గ్రామానికి ఎనలేని సేవలందించిన వ్యక్తి క్రాంతి కుమార్ అని కానీ బదిలీ పై పాపయ్యపల్లి గ్రామంలో నుండి వేరే గ్రామానికి వెళ్లడం చాలా బాధాకరమని, గ్రామంలో అందరితో మమేకమై ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడుగా ఉన్నాడని గ్రామా అభివృద్ధికి ముందుండి నడిపించడంలో ఎంతో కృషి చేసి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు.పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ నా ఫస్ట్ పోస్టింగ్ పాపయ్యపల్లి గ్రామం కావడం నా అదృష్టమని నన్ను ఈ గ్రామ ప్రజలు సొంత వ్యక్తిల చూసుకొని నాకు సహకరించినందుకు పాలకవర్గానికి సిబ్బందికి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ గుండెకారి రాము,వార్డ్ సభ్యులు మీసాల శంకర్,ఆరేపల్లి స్వరూప,గుండెకారి సరోజన,తొర్నే సంజీవరావు, సూరం రవీందర్, గ్రామ ప్రజలు అంబరగొండ బాపురావు, వజ్జపల్లి మనోహర్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మయ్య, భద్రయ్య, తోపాటు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు..



**ఇళ్ళందకుంట,ఆగస్టు 25( మన వార్త ప్రతినిధి):**
బీసీ రిజ్వేషన్ల పితామహుడు బీపి మండల్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు.ఇల్లందకుంట చౌరస్తాలో బీపి మండల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు ఓబీసీలు విద్యా ఉద్యోగం లో అనుభవిస్తున్న 27 శాతం రిజర్వేషన్లు బీపీ మండల్ చేసిన సిఫార్సు వలన అని తెలిపారు.వెనుకబడిన తరగతుల స్ఫూర్తి ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని కొనియాడారు.బీసీ లు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న బీసీ పక్షపాతి అని తెలిపారు. రెండవ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు సాధించిన గొప్ప మానవతావాది అని తెలిపారు.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ జనగణన చేసినప్పుడే ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించనట్లు అవుతుందని తెలిపారు. బీపి మండల్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుమోతుకూరు శ్రీనివాస్ గౌడ్, కారింగుల రాజేందర్, గైకోటి రాజు,తోడేటి మధుకర్, వినయ్ తోలేటి,మోటపోతుల దేవేందర్, బొమ్మ మల్లయ్య ,పైడిపల్లి వీరస్వామి, మురారి రాజు, అరెల్లి తిరుపతి ,బొమ్మ శ్రీనివాస్ ,శంకర్,రాజు ,వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, వికాస్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చివేతలను మేము స్వాగతిస్తున్నాము




**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 26, (మనవార్త)**
హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటలు కాలువలను బడా బాబులు కబ్జా చేసి కట్టడాలు నిర్వహించారు. పోరంబోకు భూములు, చెరువులు ట్యాంకులు ఇంజనీరింగ్ కాలేజ్ లు, ఫంక్షన్ హాల్‌హా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. గతంలో మేము ఎన్నో పోరాటాలు చేసాము అప్పటి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. చెరువులు, కుంటలు నాళాలు ఖాళీ చేసేందుకు హైడ్రా ఏర్పాటు చేశారు.ఎన్ కన్వెన్షన్ అధినేత నాగార్జున బిగ్ బాస్ కే బాస్...నాగార్జున సినిమా యాక్టర్ కావచ్చు.సినిమాల నటించడంతోపాటు బిగ్ బాస్ లోనే వందల కోట్లహొవస్తాయి.నాగార్జునకు ఎందుకు అంత కక్కుర్తి చెరువు ఎఫ్ టి ఎల్ లో ఫంక్షన్ హాల్ కట్టడం ఏంటి. చెరువును ఆక్రమించి నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ లో సంపాదించిన డబ్బును కక్కించాలి. నష్టపరహారం కూడా కట్టించాలి. అలా వచ్చిన డబ్బులతో పేదవారికి ఇల్లు కట్టించాలి. మాజీమంత్రి మల్లారెడ్డి కూడా కబ్జాకోరు ఆయనతో పాటు మరి కొంతమంది కబ్జా కొరులు ఉన్నారు.పైకి రాజకీయ నాయకులుగా నటిస్తూ లోపల కబ్జాలకు పాల్పడుతున్నారు. హైదరాబాదులో నాళాలు చెరువుల కుంటలు, కబ్జాలు కావడంతో పదినిమిషాలు వర్షం పడితే నగరం నరకంగా మారుతుంది. మధ్యతరగతి పేదవారు నోటరీ భూముల్లో ఇల్లు కట్టుకున్నారు. అలాంటి వారికి రెగ్యులర్ చేయండి. కానీ అలాంటి వారి పొట్ట కొట్టమాకండి. సి.ఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టవద్దు. పారదర్శకంగా వ్యవహారించాలి. ఏ పార్టీ వారైన అక్రమ నిర్మాణం చేపట్టిన కూల్చాలి. మేము కూడా హైడ్రా కట్టడాలను కూల్చివేతను పరిశీలిస్తాము. కబ్జా కొరులు ఎం.ఐ.ఎం పార్టీ నేతలు ముందు అలాంటి వాళ్ళ అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేయండి. కోర్టులు కూడా అక్రమ నిర్మాణాల స్టే వ్యవహారంలో ఆచితూచి వ్యవహరించాలన్నారు.